# సిలిండర్ ను వేయింగ్ మిషన్ ద్వారా తూకం వేసి డెలివరీ చేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి**



**ఒంగోలు,జూన్ 08.అక్షర టైమ్స్ :** ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా లోని గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో ఒంగోలు లోని ప్రకాశం భవనలో గల కలెక్టర్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశము ఉద్దేశించి మాట్లాడుతూ గ్యాస్ డెలివరీ సమయములో వేయింగ్ మిషన్ ద్వారా తప్పకుండా సిలిండరు ను తూకం వేసి డెలివరీ చెయ్యాలని, డెలివరీ సమయములో కన్సుమర్ ఇంటి వద్ద లేని పక్షములో మరుసటి రోజున కన్సుమర్ ఇంటి వద్దకు మరల వెళ్లి డెలివరీ చేయవలెనని, ఆన్ లైన్ ఓ.టి.పి ద్వారానే గ్యాస్ డెలివరీచేయ్యాలని, డెలివరీ బాయ్ కన్సుమర్స్ తో మర్యాద పూర్వకంగా మాట్లాడే విధముగా గ్యాస్ యాజమాన్యం వారు చర్యలు తీసుకోవాలని , రశీదు కు మించి ఎవరైనా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే సంబంధిత గ్యాస్ ఏజెన్సీల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీపం-2 క్రింద అర్హులైన వారికి సబ్సిడీ వస్తుందా లేదా అనే విషయమును పరిశీలించాలని, అలాగే పెండింగ్ కాల్స్ లేకుండా చూడాలని, పెండింగ్ కాల్స్ విషయములో ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలని, ఇకపై ఎలాటి అభియోగాలు రాకుండా చూడాలని, అట్లు కాకుండా ఎటువంటి అభియోగాలు వచ్చిన లేదా ఐజిఆర్ఎస్ ద్వారా అభియోగాలు పై చర్యలు తీసుకోవడం జరిగుతుందని హెచ్చరించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా పౌరసరఫరాల అధికారి యస్. పద్మశ్రీ,, సహాయ సరఫరా అధికారి జె. రవి, జిల్లా లోని ఎన్ ఫోర్సుమెంట్ సిబ్బంది మరియు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ డీలర్లు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చే సంస్కరణలో భాగమే ప్రజా దర్బార్

**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

**ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం లక్ష్యంగా కూటమి ప్రయాణం**





**ముండ్లమూరు,జూన్ 08.అక్షర టైమ్స్ :** మండల కేంద్రమైన ముండ్లమూరు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజాదర్బార్ లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం లో అద్దంకి ఆర్డీఓ విజయజ్యోతి, రెవెన్యూ, ఎలక్ట్రికల్, పంచాయతీరాజ్, ఎంపీడీఓ, హౌసింగ్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుండి రెవిన్యూ సమస్యలు ఎక్కువగా వినతులు వచ్చాయని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ తెలిపారు. రెవెన్యూ అధికారులు రైతులను, ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పవద్దని చిన్నచిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వచ్చే ప్రజా దర్బార్ జరిగే లోపు పరిష్కరించే సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను కోరారు. ఏవైనా జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలు ఏమైనా ఉంటే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ సమస్యలు కూడా స్వీకరించడం జరిగిందన్నారు. కొత్త పెన్షన్ల కోసం వందలు అర్జీలు పెట్టుకున్నారని త్వరలో అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రోడ్లు, డ్రైన్లు, మౌలిక సదుపాయాల కల్పనకు కొన్ని గ్రామాలలో అవసరమని వినతులు ఇచ్చారని వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో నిధులను మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మనం ముండ్లమూరు మండలంలో లక్షలాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతున్నామన్నారు. మిగిలి ఉన్న సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాటర్ ట్యాంకు అవసరమని కూడా ఒక వినతి అందిందని సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు వెంటనే అందుకు సంబంధించిన అంచనాలు రూపొందించాలని ఆదేశించామన్నారు. ఇలా ప్రతి సమస్యకు ప్రజల వద్దకు ప్రభుత్వం వచ్చి పరిష్కరించే దానిలో భాగంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ప్రతి అభివృద్ధి సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలన్న లక్ష్యంతో మన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన సాగిస్తుందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా సమస్యలను అధిగమించాలని ప్రజల సమస్యలను పరిష్కరించే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని డాక్టర్ లక్ష్మీ కోరారు. ఈ కార్యక్రమం లో మండలం లోని అన్ని గ్రామాలనుండి ప్రజలు, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట రామారావు, మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపి నాయకులు, కూటమి శ్రేణులు హాజరైనారు.

# అంగన్వాడి కార్యకర్తలకు ఏఐ ఈసిడి స్క్రీనింగ్ ట్రైనింగ్ క్లాసులు





**తాళ్లూరు,జూన్ 08.అక్షర టైమ్స్ :** నవ చేతన 0 నుండి 6 సంవత్సరముల పిల్లలలో పిల్లల యొక్క అభివృద్ధిలో మరియు పోషణ అభివృద్ధి, సామాజిక, మానసిక, శారీరక అభివృద్ధి లక్ష్యంగా సోమవారం తాళ్లూరు మండలంలోని గంగవరం జడ్పీ హైస్కూల్ నందు అంగన్వాడీ కార్యకర్తలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. దీనిలో భాగంగా పిల్లలకు 2 సంవత్సరంల లోపు మెదడు 80 % అభివృద్ధి చెందుతుంది. ఈ అభివృద్ధిని చెందడానికి పిల్లలలో ఉన్న లోపాలను గుర్తించి స్క్రీనింగ్ చేసి యాప్ ద్వారా నమోదు చేసి డాక్టర్ కు రెఫర్ చేయడం జరుగుతుంది. పిల్లల అభివృద్ధిలన్నీ రెండు సంవత్సరాలలోపే జరుగుతాయి. కాబట్టి తల్లిదండ్రుల సమావేశములు నిర్వహించి అవగాహన కల్పిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, సిడిపిఓ ఆరు పరిమళ, సూపర్వైజర్లు కే అనురాధ, బి సునీత పాల్గొన్నారు.

# సర్ పై బిఎల్ఏ లు అప్రమత్తంగా ఉండాలి

**పత్తి రవిచంద్ర**





**కురిచేడు,జూన్ 08.అక్షర టైమ్స్ :** స్థానిక గుంటక నాసర్ రెడ్డి కళ్యాణమండపం లో వైయస్సార్సీపి నేతలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సర్ పై బి ఎల్ ఏ లు అప్రమతంగా ఉండాలి అని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ మెంబెర్ పత్తి రవిచంద్ర అన్నారు. సోమవారం కురిచేడు లో మండల బిఎల్ఏ లకు ట్రైనింగ్ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ జూన్ 15 వ తేది నుండి ఎస్ఐఆర్ జరుగుంతుంది అని, ప్రతి ఒక్క బిఎల్ఏ ఇంటింటికి వెళ్లి బిఎల్ఓ తో కలిసి పనిచేసి మన ఓట్లను తీసి వెయ్యకుండా చూసుకోవాలి అని, డబల్ ఓటర్లను చనిపోయిన వారి ఓట్లను తీసి వెయ్యాలి అని అన్నారు.కొత్త ఓటర్లను నమోదు చేసుకువాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్, జడ్పీటీసీ నుసుం నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ మేరువ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి లింగారెడ్డి, దర్శి నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు నిమ్మకాయల రాజయ్య,యూత్ అధ్యక్షులు కానాల శివారెడ్డి, ఉట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన జనసేన యువ నాయకుడు పారుపల్లి చలంని పరామర్శించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



**గోకవరం,జూన్08.అక్షర టైమ్స్ :** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కామరాజుపేట జనసేన పార్టీ యువ నాయకుడు పారుపల్లి చలం ఇటీవలే అనారోగ్యానికి గురవ్వారు.ఈ క్రమంలో జగంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కు, కామరాజుపేట గ్రామ జనసేన పార్టీ నాయకులు గుల్లంపూడి ఆనంద్ సమాచారం అందించడంతో పారుపల్లి చలం నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,పారుపల్లి చలం అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.పారుపల్లి చలం జనసేన ఇన్చార్జ్ రమేష్ తో, గుండెకు సంబంధించి ఇబ్బందిగా ఉండటం వలన హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని గత రెండు రోజులు క్రితం కామరాజుపేట గ్రామం రావటం జరిగిందని చలం తెలిపారు. ఈ సందర్భంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారి కుటుంబ సభ్యులు బిజెపి గోకవరం మండల మాజీ అధ్యక్షులు ముక్క శ్రీనివాస్ కి,పారుపల్లి వీరబాబు కి, చలం ఆరోగ్యం పై, పలు జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో కామరాజుపేట జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజమండ్రపు నరసింహామూర్తి,గుల్లంపూడి నాగేశ్వరరావు, రాజమండ్రపు సుబ్బారావు,రాజమండ్రపు రాజు,దూళ్ల బాబ్జి, కలవలపల్లి చిన్న, మార్ని చంద్రావు, రాజమండ్రపు శ్రీను,సుంద్రి అన్నవరం,మార్కొండ సిమయ్య,రాజమండ్రపు సత్తిబాబు,సుంద్రి రామారావు, కలవలపల్లి గంగరాజు,జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రేవంత్ రెడ్డి మెచ్చిన ఫొటో

**త్రి జనరేషన్స్ గురించి వివరించిన పరమేశ్వర్ రెడ్డి**

**ఒక మంచి ఫొటో ఎన్నో హృదయాలను కదిలిస్తుంది**

**ఎంతో మందిని ఆలోచింప చేస్తోంది**





**ఉప్పల్,జూన్08.అక్షర టైమ్స్ :** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి , ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి సంబంధించిన త్రి జనరేషన్స్ ఫొటోను వారికే బహుకరించారు.సీఎం రేవంత్ రెడ్డి కి పరమేశ్వర్ రెడ్డి త్రి జనరేషన్స్ ఫొటో గురించి వివరించడంతో చాలా సంతోషంగా ఫొటోను సభా ముఖంగా స్వీకరించారు.

# రాజ్యసభ కూటమి అభ్యర్థులకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అభినందనలు

**అభ్యర్థులను ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై సంతకం చేసిన ఎమ్మెల్యే**

**చంద్రబాబు నాయుడు వారి ఎంపిక అద్భుతం: బత్తుల బలరామకృష్ణ**







**రాజానగరం,జూన్08.అక్షర టైమ్స్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజ్యసభ ఎన్నికల బరిలో నిలిపిన ముగ్గురు అభ్యర్థులు చింతకాయల విజయ్, బాష్యం రామకృష్ణ, మరియు సానా సతీష్ వారు నామినేషన్ దాఖాలు చేసిన నేపథ్యంలో ఈ యొక్క నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని, వారి అభ్యర్థిత్వాన్ని జనసేన పార్టీ తరుపున ప్రతిపాదిస్తూ సంతకం చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ .ఈ సందర్భంగా అభ్యర్థుల నామినేషన్ పత్రాల పై ఆయన సంతకం చేశారు. అనంతరం అభ్యర్థులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించి, విజయకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారికి, విద్యా రంగంలో విశేష సేవలందించిన ప్రముఖులకు మరియు యువ నాయకత్వానికి రాజ్యసభ స్థానాల్లో అవకాశం కల్పించడం అభినందనీయం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక సమతుల్యతను పాటిస్తూ, పార్టీ పట్ల విధేయత కలిగిన సమర్థులైన నేతలను ఎంపిక చేశారు. విద్యావేత్త, భాష్యం విద్యాసంస్థల చైర్మన్ బాష్యం రామకృష్ణ , తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా వింగ్‌ను సమర్థవంతంగా నడిపిన యువనేత చింతకాయల విజయ్ మరియు సీనియర్ నేత సానా సతీష్ ఎంపికతో పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం బలమైన గళం వినిపించే అవకాశం దక్కింది. ఢిల్లీ పెద్దల సభలో మన రాష్ట్ర ప్రయోజనాల కోసం, కూటమి ప్రభుత్వ ప్రగతి ప్రయాణం కోసం ఈ ముగ్గురు నేతలు అద్భుతంగా పనిచేస్తారనే నమ్మకం ఉంది. రాబోయే ఎన్నికల ప్రక్రియలో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికై, సగర్వంగా రాజ్యసభలో అడుగుపెడతారు.అని అన్నారు.

# చిన్నకొండెపూడి గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్ ) చెక్కుల పంపిణీ



**సీతానగరం,జూన్08.అక్షర టైమ్స్ :** రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వారి ఆదేశాల మేరకు, వారి సతీమణి బత్తుల వెంకటలక్ష్మి ఈరోజు సీతానగరం మండలం చిన్నకొండెపూడి గ్రామానికి చెందిన ఇంద్రపాటి కుమారి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 15,180/- ఆర్థిక సహాయం చెక్కును ఆమె స్వయంగా అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మరియు వారి ఎకుటుంబ సభ్యులు తమకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి, వారి సతీమణి వెంకటలక్ష్మి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నానక్‌రామ్‌గూడలో చట్టవ్యతిరేక సమావేశం - 11 మంది అరెస్ట్

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు**

**శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్.శ్రీనివాస్ హెచ్చరిక**



**శేర్లింగంపల్లి,జూన్08.అక్షర టైమ్స్:-ప్రతినిధి :** భూ వివాదాల పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్ స్పష్టం చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడలో భూ వివాదం నేపథ్యంలో చట్టవ్యతిరేకంగా గుమికూడి దౌర్జన్యానికి దిగిన 11 మంది వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించారు.

**పోలీసుల కథనం ప్రకారం:**

ఈ నెల 7వ తేదీన నానక్‌రామ్‌గూడ ప్రాంతంలోని ఒక స్థలంలో భూ వివాదానికి సంబంధించి 10 నుండి 15 మంది వ్యక్తులు చట్టవ్యతిరేకంగా గుమికూడారు. స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం గచ్చిబౌలి పోలీసులకు అందింది. దీంతో పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ చట్టవ్యతిరేక సమావేశం ఏర్పాటు చేసి దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్న 11 మందిని గుర్తించారు. అక్కడ ఎందుకు ఉన్నారని పోలీసులు ప్రశ్నించగా.. వారు సరైన సమాధానం ఇవ్వకపోగా, పోలీసుల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

**భూ సెటిల్‌మెంట్ కోసం వచ్చి..**

పోలీసుల విచారణలో నానక్‌రామ్‌గూడ పరిధిలోని 'జనచైతన్య కంపెనీ'కి సంబంధించిన భూ వివాదం ఉన్నట్లు తేలింది. ఈ వివాదాన్ని సెటిల్ చేసేందుకు సదరు కంపెనీలో పనిచేసే శివప్రసాద్, శ్రీకాంత్ గౌడ్‌లు కొంతమందిని అక్కడికి పిలిపించినట్లు వెల్లడైంది. అదుపులోకి తీసుకున్న వారిలో హర్విందర్ సింగ్, సూర్జీత్ సింగ్, మేరాజ్, జగదీష్ సింగ్, హరిప్రీత్ సింగ్, సిమ్రంజిత్ సింగ్, ఉపేందర్ సింగ్, చరణ్ సింగ్, బల్వేందర్ సింగ్, వ

రెండు దశాబ్దాలకు ఘట్స్ ఉన్న ఒక్క మగాడు దొరికాడు ప్రతాప్ రెడ్డి

ఆయన మగతనాన్ని చూసి కూడా ఇంకా ఎందుకు రెచ్చి పోతావ్

నాడు, నేడు కావ్య కృష్ణారెడ్డి చేసిన పనుల్లో మగతనం చూపాడు

పేదలకు ట్యాప్ లు వేయించు అంటే విజిలెన్స్ ఎంక్వరీ అంటావు

మతి పోయిన మాటలు ఆపు, కావలి రాజకీయాల్లో ప్రతాప్ రెడ్డి ఒక జోకర్

మాజీ ఎమ్మెల్యే పై రెచ్చిపోయిన టీడీపీ నాయకులు

**కావలి,జూన్08.అక్షర టైమ్స్ :** కావలి టిడిపి పార్టీకి గత రెండు దశాబ్దాల కు గాను ఒక గట్స్ ఉన్న మగాడు దొరికాడు ప్రతాపరెడ్డి, ఆయన మగతనాన్ని చూచి కూడా ఇంకా ఎందుకు రెచ్చిపోతున్నావ్ అంటూ కావలి టిడిపి నాయకులు పలువురు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్

